# ప్రతిపక్షాల మాటలు నీటి మూటలే

- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి
- రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ సర్కారే
- మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతారావు



దామెరలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతారావు

ఎల్కతుర్తి, నవంబర్ 15 : అధికారం కోసం ప్రతి పక్ష పార్టీలు అబద్ధపు హామీలన్నీ ఇస్తున్నాయని, వారి మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతాయని మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు అభిప్రాయపడ్డారు. బుధవారం మండలంలోని దామెర, దండేపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఎరువులు, విత్తనాల కోసం రైతులు చెప్పులు క్యూలో పెట్టే దుస్థితి ఉండేదని గుర్తు చేశారు. కానీ, నేడు బీఆర్ఎస్ రైతులకు రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ అందజేస్తూ అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. గోదారి జలాలను బీడు భూములకు అందించి సస్యశ్యామలం చేసిన ఘతన సీఎం కేసీఆర్‌కి దక్కుతున్నదన్నారు. ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని, వారి మాటలు నమ్మితే అభివృద్ధి కుంటుపడుతున్నదన్నారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ బీఆర్ఎస్ కంచుకోట

- బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు వొడితెల ఇంద్రనీల్

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 15 : బీఆర్ఎస్‌కు హుస్నాబాద్ పట్టణం కంచుకోట అని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు వొడితెల ఇంద్రనీల్ అన్నారు. హుస్నాబాద్‌లో బుధవారం బీఆర్ఎస్ బూత్‌కమిటీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు ఎన్నికలపై మార్గదర్శనం చేశారు. హుస్నాబాద్‌లో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్‌దేనన్నారు. జాతీయస్థాయిలో అవార్డులు అందుకునేలా అభివృద్ధి చేసిన విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. ఎన్నికలపై ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. సతీశ్‌కుమార్‌కు భారీ మెజార్టీ తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ ఎంపీపీలు ఆకుల వెంకట్, గంగం సుజాత, కౌన్సిలర్లు కొంకట నళినీదేవి, గోవిందు రవి, గూళ్ల రాజు, బొల్లి కల్పన, జనగామ రత్నమాల, మిర్యాల రమేశ్, బొజ్జ హరీశ్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, బూత్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న ఇంద్రనీల్

# సతీశ్ కుమార్‌ను గెలిపించండి


- మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న
- 15వార్డులో ఎన్నికల ప్రచారం

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 15: హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్లిన బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. పట్టణంలోని పలు వార్డుల్లో సతీశ్ కుమార్‌కు మద్దతుగా కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 15వ వార్డులో ఆమె మాట్లాడుతూ వెనకబడిన ప్రాంతాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పర్చిన నాయకుడు సతీశ్‌కుమార్ అన్నారు. సంక్షేమం, అభివృద్ధి ముందుకు సాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్ పర్సన్ అయిలేని అనిత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్లు కొంకట నళినీదేవి, బోజు రమాదేవి, గోవిందు రవి, గూళ్ల రాజు, బొల్లి కల్పన, మిర్యాల రమేశ్, బొజ్జ హరీశ్, వాల సుప్రజ, కోఆప్షన్ సభ్యుడు అయూబ్, మాజీ కౌన్సిలర్లు నమిలికొండ రాజయ్య, పచ్చిమట్ల ప్రతిభ, లక్ష్మణ్‌నాయక్, సారయ్య, నాయకులు బండి పుష్ప, ముప్పిడి రాజిరెడ్డి, పూదరి రవీందర్, వాల నవీన్, మిల్కూరి రవీందర్, దొంతరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు రాదు

**-ఎంపీపీ మాలోత్ లక్ష్మీబీలూనాయక్, జడ్పీటీసీ భూక్యా మంగ**

అక్కన్నపేట, నవంబర్ 15 : కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు రాదు, బీజేపీకి ఓటేస్తే మతఘర్షణలు సృష్టిస్తున్నదని ఎంపీపీ మాలోత్ లక్ష్మీబీలూనాయక్, జడ్పీటీసీ భూక్యా మంగ అన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి ఎంపీపీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను మూడోసారి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు మాలోత్ బీలూనాయక్, మాలోత్ రామచంద్రం, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కందుల రాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కాసర్ల అశోక్‌బాబు, లింగాల సాయన్న, జిల్లెల గాల్‌రెడ్డి, మ్యాక నారాయణ, కరివేద నరేందర్‌రెడ్డి, గుగులోతు తిరుపతినాయక్, రాజునాయక్, పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



హుస్నాబాద్ టౌన్ : 19వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ బొజ్జ హరీశ్



అక్కన్నపేట: పోతారం(జే)లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ



మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్, జడ్పీటీసీ వంగ రవి, బీఆర్ఎస్ నాయకులు

# పొన్నం అసత్య ఆరోపణలు మానుకోవాలి

- గండిపల్లి ప్రాజెక్టుపై అనవసరపు ఆరోపణలు తగదు
- హుస్నాబాద్ అభివృద్ధికి సతీశ్‌కుమార్ ఎనలేని కృషి
- జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్

భీమదేవరపల్లి, నవంబర్ 15: హుస్నాబాద్ శాసన సభ్యుడు, బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌పై కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ చేస్తున్న అసత్య ఆరోపణలను వెంటనే మానుకోవాలని హనుమకొండ జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్ అన్నారు. ముల్కనూరులో హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని పొన్నం ప్రభాకర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. సమైక్య రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం గండిపల్లి ప్రాజెక్టుకు 1.4 టీఎంసీ సామర్థ్యానికి ప్రతిపాదిస్తే.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత సీఎం కేసీఆర్ 8.3 టీఎంసీకి పెంచారని గుర్తుచేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో నాడు సాగు, తాగునీరు లేక ప్రజలు అల్లాడిన విషయం ఇప్పుడే వచ్చిన పొన్నంకు ఎలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితో మిషన్ కాకతీయ పథకం ప్రవేశపెట్టి చెరువులను పునరుద్ధరించారని గుర్తుచేశారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో జడ్పీటీసీ వంగ రవి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి రాజిరెడ్డి, సర్పంచ్ మాడుగుల కొమురయ్య, బీఆర్ఎస్ నాయకులు నవాబ్‌పాషా, గద్ద సమ్మయ్య, లింగాల సాయన్న, మాక నారాయణ, గద్దల రమేశ్, మాక లాజరస్, గూడ రాజ్‌కుమార్, శనిగరం సదానందం, మాడుగుల అశోక్, గొర్రె సదానందం పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నగేశ్‌ముదిరాజ్

# బీజేపీకి రాజీనామా చేసిన నగేశ్ ముదిరాజ్

## పార్టీలో సరైన గుర్తింపు లేకనే రాజీనామా చేసినట్లు వెల్లడి

హుస్నాబాద్, నవంబర్ 15 : మన తెలంగాణ ముదిరాజ్ మహాసభ మత్స్యకార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నగేశ్ ముదిరాజ్ బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి మాట్లాడారు. బీజేపీలో బీసీలకు గుర్తింపు ఉంటుందని ఇన్ని రోజులు ఆ పార్టీలో పనిచేశారని, అందులోని గ్రూపు తగాదాలు, పనిచేసే వారికి గుర్తింపు లేకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. బండి సంజయ్ విధానాలు నచ్చకనే తాను పార్టీకి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. భవిష్యత్ కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు. సమావేశంలో మన తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు చింతల రామచంద్రం ముదిరాజ్, రమేశ్‌ముదిరాజ్, బొల్లి హనుమంతుముదిరాజ్, రవీందర్‌ముదిరాజ్, జగదీశ్‌ముదిరాజ్, పిల్లి తిరుపతి, రామచంద్రం, యాదగిరి, రాజు, మహేశ్‌ముదిరాజ్ పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సోదరి ప్రచారం

ఎల్కతుర్తి, నవంబర్ 15 : హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ సోదరి స్వాతి పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వల్భాపూర్, దండేపల్లి గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బొట్టు పెట్టి, ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని వివరించారు. బీఆర్ఎస్ మండల మహిళా సంఘం నాయకురాళ్లు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సోదరి స్వాతి